

వివరాలు మెయిన్‌లో

**నవతరానికి కొండవీటి కుటుంబం స్ఫూర్తి**


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 19 ఏప్రిల్, 2025 | పేజీలు : 06


# వక్ఫ్‌బోర్డుతో మైనారిటీ వర్గాలకు అన్యాయం

## వక్ఫ్ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి : సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి




**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** కేంద్రంలో మోడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం వలన మైనార్టీ వర్గాలకు తీరని అన్యాయం జరుగుతుందని వెంటనే చట్టం సవరణను వెనక్కి తీసుకోవాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సిపిఐ నల్లగొండ జిల్లా సమితి కౌన్సిల్ సమావేశం శుక్రవారం స్థానిక మగ్దూమ్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి పల్లా వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సవరణ చట్టంనికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజా స్వామ్యవాదులు, మేధావులు, ఉద్యమకారులను అన్నివర్గాల ప్రజలు కేంద్రప్రభుత్వ నిరంకుశ వైఖరిని పోరాటాల ద్వారా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సంపన్న వర్గాలకు దేశ సంపదను కట్టబెట్టడం కాకుండా వారికి అనుకూలమైన చట్టాలను తీసుకొచ్చి పేద ప్రజల పై ధరలు పనుల భారం మోపుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో ఒకవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం 500 రూపాయలు వంటగ్యాస్ పై రాయితీ ఇస్తుంటే కేంద్రప్రభుత్వం 50 రూపాయలు గ్యాస్ ధర పెంచడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని ఎత్తివేసి భూ భారతి తీసుకురావడం జరుగుతుందని ఈ భూ భారతి ద్వారా నైనా కొన్ని ఏళ్ల నుండి ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని కోరారు.

## వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి :ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

వాతావరణం మార్పుల వల్ల వడగాలులతో కురుస్తున్న అకాల వర్షాల వలన ఆరుగాలాలు రైతులు కష్టపడి పండించిన పంటలు పూర్తిగా దెబ్బతినిపోయాయని వెంటనే సర్వే చేసి నష్ట పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం ప్రభుత్వ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యం కొనుగోలు వేగమంతం చేయాలన్నారు. సిపిఐ గ్రామ శాఖ, మండల సమితి మహాసభలు మే, జూన్ మాసంలో జిల్లా వ్యాప్తంగా ఉత్సాపూరితంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆది రెడ్డి,ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి లోడంగి శ్రవణ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,ఆర్ అంజయ్య చారి, బులుగూరి నరసింహ,టి వెంకటేశ్వర్లు,నలప రాజు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.





## రైతులకు సూక్ష్మ సేద్యం స్ప్రింకర్లు, పైపులు

**ప్రజాపక్షం/దేవరకొండ :** పంటలకు నీరు అందించేందుకు సబ్సిడీపై సూక్ష్మ సేద్యం పరికరాలు పైపులు, స్ప్రింకర్స్‌ను శుక్రవారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖ వారు ఏర్పాటు చేసిన సూక్ష్మ సేద్యం పరికరాలు పంపిణి కార్యక్రమంలో పాల్గొని మంజూరు అయిన లబ్దిదారులకు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా పాలనలో భాగంగా వ్యవసాయం, విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. రైతులు పండించిన పంట ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రంలోనే విక్రయించాలని, దళారులకు పంటను అమ్మి మోసపోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, సర్వయ్య, బిక్కు, గోవింద్, పాపానాయక్, హరికృష్ణ, రాంసింగ్, నర్య తదితరులు పాల్గొన్నారు.

## విరుద్ధంగా ఉన్న దుకాణ సముదాయాలను తొలగించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రెడ్డికాలనీ ఎస్‌బీఐ కాంప్లెక్స్ వెనుక సెట్‌బ్యాక్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రెసిడెన్షియల్ ఏరియాలో నిర్మించిన దుకాణ సముదాయం కట్టడాలను తొలగించాలని ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య కోరారు. సుందర్‌నగర్‌లో మురుగుకాల్వపై ఇండ్లు నిర్మించాడన్న ఆరోపణలపై పేద గుడిసె కూల్చిన అధికారులు రెసిడెన్షియల్ ఏరియాలో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన సముదాయాన్ని ఎందుకు కూల్చరని ప్రశ్నించారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోతుగంటి కాశి తదితరులు పాల్గొన్నారు.

## రంగురంగుల బ్రోచర్లతో తల్లిదండ్రులను మోసం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో ఉన్న కార్పోరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల ఇండ్ల చుట్టు తిరుగుతూ మీ పిల్లల భవిష్యత్తు మాదేనని మాయమాటలతో, రంగురంగుల బ్రోచర్లతో అబద్ధపు వాగ్ధానాలతో తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్నాయని వీటిపై ప్రభుత్వ పర్యవేక్షణ కరువైందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్తానికంగా మాట్లాడుతూ కార్పోరేట్ విద్యా సంస్థలు పోటీపడి మోసం చేస్తున్నాయని అన్నారు. దీనికి తోడు పీఆర్‌వోలు తల్లిదండ్రుల అడ్రస్సులను, ఫోన్ నెంబర్లను తీసుకోని వాళ్లకు ఫోన్ చేస్తూ ఇప్పుడు అడ్మీషన్ తీసుకుంటే మీ పిల్లలకు ఫీజులో రాయితీ ఉంటుందని లేకపోతే లక్షల రూపాయలు కట్టాల్సి వస్తుందని చెప్తున్నారని, కనీస మౌలిక వసతులు కూడా కల్పించకుండా విద్య పేరుతో పెద్ద ఎత్తున దోపిడికి సిద్ధమయ్యారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు.

## క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకాలు



## రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ప్రజాపక్షం/చివ్వెంల:** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని సేవాలాల్ తండా నుండి లక్ష్మీ నాయక్ తండా వరకు జై బాపు, జై అంబేద్కర్, జై సంవిధాన్ పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అణిచివేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రజలను రాజ్యంగం పట్ల చైతన్యం చేసేందుకు ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరారపు శ్రీనివాస్, వెన్న మధుకర్ రెడ్డి, వెంకన్న, జాఫర్, వీరయ్య, నాగు నాయక్, సోమిరెడ్డి, చిన్న పాల్గొన్నారు.




## జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలి




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలని బాల వికాస్ జిల్లా ఇన్‌ఛార్జి సమన్వయకర్త మాధవి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సృజన కాన్సెప్ట్ స్కూల్‌లో భగవాన్‌శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా మంచి తల్లిదండ్రులు కావాలంటే ఎలా అనే అంశం మీద విద్యానగర్‌కు చెందిన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడారు. రోజుకు కొంత సమయం పిల్లల కోసం కేటాయించి వారు ఎంచుకున్న లక్ష్యసాధన కోసం ప్రోత్సహించాలన్నారు. తల్లిదండ్రులు జీవితంలో అభివృద్ధి చెందుతూ అదే దిశగా పిల్లలను ఉన్నత స్థానానికి ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాంబాబు, గిరిజ, శోభ, రమాదేవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## బానునాయక్ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని ప్రశాంత పురి తండాకు చెందిన జటావత్ బానునాయక్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ప్రశాంతపురి తండాలో మృతిడి కుటుంబాన్ని రవీంద్ర కుమార్ పరామర్శించి, తన ప్రగాఢ సానుబూతిని తెలిపారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## విద్యుదాఘాతంతో ఆవు దూడ మృతి



**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం తేల్దేవరపల్లి గ్రామంలో రైతు వాంకునావత్ నరేందర్ కు చెందిన ఆవు దూడ మెత్య తండా వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేసిన ఇస్లావత్ లచ్చయ్య భూమిలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మె తక్కువగా ఉండడంతో విద్యుత్ వైర్లు తాకటంతో విద్యుత్ షాక్ రావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఇది గమనించిన రైతులు విద్యుత్ అధికారులకు తెలపడంతో పంచనామా నిర్వహించారు. సుమారు రూ. 30వేలు ఉండవచ్చని ప్రభుత్వం తమకు ఆర్థిక సహాయం అందించాలని రైతు నరేందర్ కోరారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామలింగయ్యకు సన్మానం

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నీయమితులైన సిపిఐ జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్యను శుక్రవారం బంగారిగడ్డ గ్రామంలోని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ సేవాదళ్ మునుగోడు నియోజకవర్గ నాయకులు పెండ్యాల విష్ణు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ నాయకుడు లెనిన్ , ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్ , సందీప్ , శివ తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని చెన్నగోని లక్ష్మీ దుర్గయ్య దంపతుల కుమారుడు వెంకటేష్‌గౌడ్ లక్ష్మీ ప్రియ వివాహం జనప్రియ గార్డెన్‌లో జరిగింది. రావుల జంగమ్మ వెంకటయ్య యాదవ్ దంపతుల కుమారుడు యాదగిరియాదవ్ గిరిజారాణిల వివాహం విజయలక్ష్మీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగింది. ఈవివాహా వేడుకలకు దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ హాజరై నూతన వధువరులకు అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్ రెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, దేవేందర్ నాయక్, మజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్,



మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మైనార్టీ నాయకుడు నజీర్ మౌలానా, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కురి వేమన్‌రెడ్డి, బిక్కునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న టాటా ఏస్‌కు బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండల కేంద్రంలోని కనక దుర్గ ఆలయం సమీపంలో వర్టూర్ నుండి మోటకొండూరు వైపు వస్తున్న ఉల్లి గడ్డల వ్యాపారం టాటా ఎసి వాహనం టిజి30టి 3829 నెంబర్ గల వాహనంను మోటకొండూరు నుండి వర్టూర్ వైపు వెళ్తున్న బైక్ నెంబర్ టిఎస్ 30సి 1675 పల్లె సోమేశ్వర్ గ్లామర్ బండి పైన వెళ్తూ దారిలో మార్గమధ్యలో అతివేగంగా అజాగ్రత్తగా ఎదురుగ వెళ్లి గుద్దుకోవడం జరిగిందని, సోమేశ్వర్ తలకి కళ్ళకి బలమైన గాయాలు అయినాయని, అతనికి 108 అంబులెన్సులో దగ్గరలో వున్నా మోటకొండూర్ పిహెచ్‌సిలో ప్రథమ చికత్స చేసి మెరుగైన చికిత్స నిమితం బోనగిరి ఏరియా హాస్పిటల్ పంపడం జరిగిందని, అక్కడి నుండి మెరిగైన చికిత్స నిమితం గాంధీ హాస్పిటల్ హైదరాబాద్ పంపడం జరిగిందని మోటకొండూరు ఎస్ఐ నాగుల ఉపేందర్ తెలిపారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నార్మల్ గానే వున్నదని, పల్లె ఉప్పయ్య పిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి ఎంక్వయిరీ చేస్తున్నట్లు ఎస్ ఐ ఉపేందర్ యాదవ్ చెప్పారు.

## రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గోవిందరావు





**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌:** హుజూర్ నగర్ నియోజకవర్గ రియల్ ఎస్టేట్ అసోసియోషన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బొడ్డు గోవింద రావు,ప్రధానకార్యదర్శిగా వట్టికూటి శ్రీనివాస్ గౌడ్‌లు ఏకగ్రీవంగా రెండవ సారి ఎన్నిక అయ్యారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని రియల్ ఎస్టేల్ కార్యాలయంలో నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఆ ఎన్నికలో అధ్యక్షుడిగా బొడ్డు గోవింద రావు,ప్రధానకార్యదర్శిగా వట్టికూటి శ్రీనివాస్ గౌడ్‌లతో పాటు ఉపాధ్యక్షుడిగా వై.లింగ రాజు,కోశాధికారిగా శెట్టి శ్రీనివాస్,కార్యదర్శులుగా నారబోయిన నరసింహారావు,ఓరుగంటి మధు, లక్ష్మ ణ్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ లుగా కర్నాటి నాగేందర్ రెడ్డి,కొత్తూరు బ్రహ్మచారి,భీమిశెట్టి రవి,వెంకట రత్నం,గౌరవసలహాదారుడుగా కర్నే శ్రీనివాస్,సత్యనారాయణ, కంబాల శ్రీనివాస్, యోహన్, లీగల్ అడ్వైజర్ గా ధూళిపాళ శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

## 22న వక్ఫ్ సవరణ చట్టం రాజ్యంగా విరుద్ధం అంశంపై సెమినార్

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఈనెల 22వ తేదీ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులో గల మమత బాంకెట్ హాల్‌లో వక్ప్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ విరుద్ధం అనే అంశంపై జరుగు సెమినార్‌ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో సెమినార్‌కు సంబంధించిన కరపత్రాలను ముస్లీం మైనార్టీలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 2025 వక్ప్ సవరణ చట్టాన్ని ఆమోదించి ముస్లీం మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. సవరించిన చట్ట ప్రకారం మైనార్టీలకు వక్ప్ ఆస్తులపై ఎలాంటి హక్కులు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. రాజ్యాంగలో సమానత్వాన్ని, మత స్వేచ్చను సమాది చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ ముస్లీం మైనార్టీ, దళిత ఆదివాసి వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలోఈ నెల 22వ తేదీన సూర్యాపేట



జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సెమినార్‌కు ముస్లీం మైనార్టీలకు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిధులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ కమిటి సభ్యులు, ఆవాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ముస్లీం మైనార్టీ నాయకులు ఫక్రుద్దీన్, మౌలాన, అస్రార్ సాహెబ్, సిపిఎం నాయకులు ముల్కలపల్లి రాములు, కోట గోపి, సయ్యద్ షాకిరా, జహంగర్, మేకపోయిన శేఖర్, నర్సింహరావు, దనియాకుల శ్రీకాంత్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** పట్టణంలో గురిజ అశోక్ స్వామి ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా విచ్చేసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమములో మాజి జడ్‌పిటిసి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నాయకులు పాశం శ్రీనివాస్‌రెడ్డి, సట్టు సత్తయ్య, బింగి కొండయ్య,మాదాసు నర్సింహ్మ తదితరులు పాల్గోన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :**మండల కేంద్రంలోని పాత ఊరుకు చెందిన గుంటోజు మల్లయ్య చారి(70) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల ముస్లీం మైనార్టీ నాయకుడు నజీర్ మౌలానా, బూడిద మల్లేష్‌యాదవ్, ఎలిమినేటి సాయిలు అంత్యక్రియల నిమిత్తం కొంత ఆర్థిక సహాయంను మల్లయ్య చారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మల్లయ్య పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

## భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** మున్సిపల్ పరిధిలోని పిల్లల మర్రి గ్రామంలోని చారిత్రాత్మకమైన శివాలయాల్లో శుక్రవారం శ్రీ సరస్వతిదేవికి మూల నక్షత్రం సందర్భంగా అర్చకులు పంచామృతాలతో అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ అభిషేకం చేశారు. అనంతరం విశేష పూజలు చేసి మహిళ భక్తులతో కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగ్యం మధు, ఉమాకాంత్, అశోక్, పూర్ణయ్య, ఆలేటి సాంబయయ్య, నరసమ్మ, శ్రీలత, లజిత, అనిత, త్రివేణి, మహిళ భక్తులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాల పట్ల హర్షం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నాకు ధన్యవాదాలు తెలుపుతూ నల్ల చట్టానికి స్టే విధించడం పట్ల ఏఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి ఫారూఖ్ హర్షం ప్రకటించారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఇలాంటి నల్ల చట్టాలను రాబోయే రోజుల్లో వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో తాళ్లపల్లి సురేష్, హాజీబాబా, కరీం, నవాజ్ పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా కిసాన్ సభ్యుడిగా రామచంద్రం ఎన్నిక



**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని కచలాపురం గ్రామానికి చెందిన నల్లగొండ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సహాయ కార్యదర్శి గురుజ రామచంద్రం ను గత మూడు రోజులుగా తమిళనాడు రాష్ట్రంలో నాగపట్నం లో జరిగిన 30వ కిసాన్ నేషనల్ మహాసభలో ఆల్ ఇండియా కిసాన్ సభ్యుడిగా గురజా రామచంద్రంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామ చంద్రం మాట్లాడుతూ రాష్ట్ర రైతుల పక్షాన వారి హక్కుల కోసం, సంక్షేమానికి నిరంతరం పోరాడుతానని అన్నారు. నా నియామకానికి సహకరించిన నేషనల్ కిసాన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాధవస్మారక సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో మూడు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు సన్నదమయ్యే విద్యార్థుల కోసం త్వరలో ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమమంలో సమితి ప్రధాన కార్యదర్శి పర్వతం శ్రీధర్, కోశాధికారి రామినేని శ్రీనివాస్, ఆర్ ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ కాచం సత్యనారాయణ, బంటు జనార్ధన్, మన్నె గణేష్, మెంచు నాగరాజు, సోమయ్య, అమరవాది రాజేష్, రమేష్, ప్రేమ్ సాయి పాల్గొన్నారు.

## డాక్టర్ సగరపును సన్మానించిన కొప్పుల

**ప్రజాపక్షం/సూర్యాపేట:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది సగరపు ప్రసాద్‌కు ఇటీవల డాక్టర్ రావడంతో శుక్రవారం జిల్లా కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బలోపేతంతో పాటు న్యాయవాధిగా ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న సగరపు ప్రసాద్ రానున్న రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. పోచంపల్లి పిఎసిఎస్ కు జలాల్పురం లోని ఐదున్నర ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించి పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చదును చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులనూ వ్యవసాయ వరి ధాన్యం కొనుగోళ్ళను ఉద్దేశించి మాట్లాడారు. పోచంపల్లిలో ఇప్పటి వరకు వడ్ల కొనుగోలు కేంద్రానికి స్థలం లేదని ప్రైవేటు స్థలం లీసుకు తీసుకోని నడిపేవారని, రైతులు పడుతున్న బాధలను కష్టాలను తెలుసుకొని రెవెన్యూ అధికారులతో మాట్లాడి జలాల్‌పూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రానికి మొదటి సారి ఐదున్నర ఎకరాలలో ల్యాండ్ అలాట్ చేసుకోవడం జరిగిందన్నారు. సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్



రెడ్డి అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం అంతా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, టౌన్ అధ్యక్షుడు భారత లవ కుమార్, ఉపాధ్యక్షులు పకీరు నర్సిరెడ్డి పాల్గోన్నారు.

# ప్రజల క్షేమం కోసమే ఏసుక్రీస్తు ప్రాణత్యాగం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రపంచ మానవాళి క్షేమం కోసమే ఏసుక్రిస్తు తన ప్రాణాలను త్యాగం చేశారని నిర్మలమాత పుణ్యక్షేత్రం విచారణ గురువులు ర ఎవరెండ్ ఫాదర్ పలస మరియన్న అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా జిల్లా కేంద్రంలోని నిర్మల మాత చర్చిలో జరిగిన గుడ్ ఫ్రైడే కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజజలంత ఒకరినొకరు ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండాలన్నారు. తాను సిలువపై మరణం పొంది ప్రజల పాపములను నుండి విముక్తి చేశారని ఏసుక్రిస్తును కొనియాడారు. అనంతరం గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు జీసస్ వేషాదారణలో సిలువతో నిర్మమాత చర్చి నుండి శంకర్ విలాస్ నుండి కొత్తబస్టాండ్ మీదుగా తిరిగి చర్చిలోని కల్వరి కొండ వరకు భక్తిశ్రద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ బాల జాన్, నిర్మలమాత దేవాలయ కౌన్సిల్ సభ్యులు మర్రెడ్డి వల్లమల్ల బాలస్వామి, నాగటి ఏసుదాసు, పాండురంగీ బాలరాజు, బందా శ్యామ్, పట్టేటి బాలశౌరీ, పిండిగ అజయ్ పాల్గొన్నారు.

# పూలే సినిమాను యాథాతథంగా విడుదల చేసేందుకు సెన్సార్‌బోర్డు అనుమతి ఇవ్వాలి

**ప్రజాపక్షం/కోదాడ:** మూడువేల ఏళ్ల కుల వ్యవస్థ బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది మహాత్మాపూలే సినిమాను ఎటువంటి సెన్సార్ లేకుండా యాధాతథంగా విడుదల చేయాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరావు, సంస్థ బాధ్యులు పందిరి నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ బస్టాండ్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి మాట్లాడారు. బ్రహ్మణ పెడరేషన్ ఈ సినిమాను నిలిపివేయాలని ఫిర్యాదు చేసిందని, చారిత్రక వాస్తవాల ఆధారంగానే ఈ సినిమాను నిర్మించారని మూడువేల ఏళ్ల పాటు శూద్రులు, చండాలురు అనే పేర్లు తొలగించి బానిసలుగా చూసిన అమానుష కుల వ్యవస్థ ఈ దేశంలో రాజ్యమేలుతుందని, తమ స్వార్ధం కోసం మతాన్ని సమాజాన్ని భరిస్తూ పట్టించిన మనువాదుల



దౌర్జన్యాలను ఒంటరిగా ఎదిరించిన దేశాలు పూలే అని బ్రహ్మణుడైన దర్శకుడు అనంత్ మహదేవన్ స్పష్టం చేశారని అన్నారు. ఎటువంటి సెన్సార్ లేకుండా సినిమా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తవరపు రామారావు, పంది తిరపతయ్య, రామనర్సయ్య, బడుగుల సైదులు, బిక్షం, హరికిషన్‌రావు, నర్సింహారావు, ఉదయగిరి, పట్టాభిరెడ్డి, నరేష్, మురళి, గోపాల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పెనియేలు చర్చిలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు



**ప్రజాపక్షం/మునగాల:** మండలంలోని బరాఖత్ గూడెం గ్రామ, మునగాల మండల కేంద్రంలోని పెనియేలు వర్షిఫ్ సెంటర్‌లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత గుడ్‌ఫ్రైడే సంకీర్తనలు అలపించారు. గుడ్ ఫ్రైడేను ఉద్దేశించి పెనియేలు సంస్థ అధ్యక్షులు ఫాస్టర్ జెజె సామ్యూల్ సన్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి కోసం తన ప్రాణం ఫణంగా పెట్టి తన స్వరక్తంతో మనల్ని కొని పాపముల నుండి విడిపించేందుకు ఈ భూమి మీదకు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు వచ్చి సర్వ మానవాళి రక్షణ కోసం ప్రాణం పెట్టి, మనల్ని ఈ లోక పాపముల నుండి విడిపించాడని, ఏసుక్రీస్తు వారు శిలువపై పలికిన చివరి ఏడు మాటలు ఆయన సంఘంలో భోధించాడు. ఈ కార్యక్రమంలో మాధవి, భారతమ్మ, సువార్తమ్మ, వీరబాబు, మేరీ, మాణిక్యమ్మ, రాజేష్, సరోజని తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి నలుగురికి గాయాలు



**ప్రజాపక్షం/అనంతగిరి:** ద్విచక్ర వాహనానికి లారీ టక్కర్ ఇవ్వడంతో బైకు అదుపుతప్పి నలుగురికి గాయాలైన సంఘటన అనంతగిరి మండలం రాఘవపురం గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన కాసర్ల శ్యాంసుందర్ అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో ఫాస్టర్‌గా పనిచేస్తూ ఉండేవాడు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే కావడంతో కుటుంబంతో సహా చర్చికి వెళ్తున్న క్రమంలో రాఘవపురం గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న లారీ టక్కర్ ఇవ్వడంతో బైకు అదుపుతప్పి నలుగురికి గాయాలైనట్లు తెలిపారు. వీరిని 108 వాహనంలో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరస్తూ నిరసన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని కొన్ని మసీదులలో వక్ఫ్ సవరణ చట్టం పట్ల నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని సీతారాంపురం అరాఫత్ మస్జీద్, ఇస్లాంపుర, బంగారుగడ్డ, తాళ్లగడ్డలోని మసీదుల ముందు కమిటీ ప్రతినిధులు, ఇమామ్‌లు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ చట్టం వక్ఫ్ ఆస్తులను కార్పోరేట్ బడా పెట్టుబడిదారులకు అప్పగించడానికేనన్నారు. వెంటనే ప్ర భుత్వం చట్టాన్ని రద్దు చేసి వక్ఫ్ ఆస్తులను ముస్లీంల సంక్షేమానికి వినియోగించాలన్నారు. ముస్లీం సోదరులు ఉన్నారు.

## మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలన



**ప్రజాపక్షం/మునగాల:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాల్లో భాగంగా మునగాల మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇంటి నిర్మాణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, గంధం సైదులు లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఐదు లక్షలతో పూర్తి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఐదు యూనిట్ల వరకు ఇంటి నిర్మించుకుంటే ప్రభుత్వం నుండి విడతల వారిగా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**ప్రజాపక్షం/మునగాల:** పశుపోషణకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించుకోవాలని వెటర్నరి లైవ్ స్టాక్ అసిస్టెంట్ ప్రశాంతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు శ్రీను, పశుపోషకులు దస్తగిరి, షరీఫ్, చినసైదా తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పార్లమెంటులో ప్రవేశ పెట్టిన వక్ఫ్ బిల్లును బేషరతుగా ఉపసంహరించుకోవా లని డాక్టర్ అన్సారీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా ముస్లిమ్ పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని అన్సారి కాలనీ గల అన్సార్ మాజీద్ ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్ల మెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరు ద్ధంగా ఉందని, ఇది సవరణ కాదు సేకరణ కోసం ప్రవేశ పెట్టిన బిల్లుగా ఉన్నదన్నారు.దీని ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మూలాన అబ్దుల్ అకీమ్, ఇమాం షకీల్, ఐశ్వక్, మహమ్మద్ సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ తనిఖీ కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/నందికొండ: నాగార్జునసాగర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నంది కొండ మున్సిపాలిటీలోని అటవీ శాఖ కార్యాలయం వద్ద ఒకటి హైదరాబాద్ రోడ్డు లోని లెఫ్ట్ కెనాల్ బెత్తెల తండా వద్ద మరొకటి అదేవిధంగా సమ్మక్క సారక్క ఫ్లై ఓవర్ సమీపంలో అటవీ శాఖ తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అను మతి జారీ చేసిన సందర్భంలో ఈ చెక్ పోస్ట్ ని ఏర్పాటు చేయడం జరిగింది ప్రస్తుతం ట్రైల్ రన్ నిర్వ హిస్తున్న ఈ చెక్ పోస్ట్ త్వరలో అధికారకంగా ప్రారం భించడం జరుగుతుంది. భారీ వాహనాలకు 80 రూపాయలు తేలిక పాటి వాహనాలకు 50 రూపా యలు వసూలు చేస్తున్నారు. వసూలైన్న నగదును వన్య ప్రాణుల సంరక్షణకు ఉపయోగించను న్నారు.

## అచ్చయ్య పరంధామ్‌కు బిసి మండల్ పురస్కారం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నల్లగొండకు చెందిన ప్రముఖ కవి, లింగమంతుల అధ్యయన పీఠం కన్వీ నర్ వల్లాల అచ్చయ్య పరంధామ్ కు యాదవ రాజ్యా ధికార సాధన సమితి బీపీ మండల్ పురస్కారం అంద జేసింది. ఇటీవల హైదరాబాదులోని బషీర్ భాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో బీసీ సంఘాల నాయ కులు సూరజ్ మండల్, ఆర్ కృష్ణయ్య, బడుగుల నాగా ర్జున తదితరుల చేతుల మీదుగా ఆయన ఈ పుర స్కారం అందుకున్నారు. లింగమంతుల అధ్యయన పీఠం కన్వీనర్ గా, పెద్దగట్టు జాతరకు రాష్ట్ర పండుగ గుర్తింపు తీసుకురావడానికి అచ్చయ్య పరంధామ్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వక్తలు అభినందిం చారు. జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న అచ్చయ్య పరంధామ్ ను నల్లగొండకు చెందిన సాహితీ వేత్తలు డాక్టర్ బెల్లి యాదయ్య, పెరుమాళ్ళ ఆనంద్, సాగర్ల సత్తయ్య తదితరులు అభినందించారు.





ప్రజా పక్షం/మునుగోడు: మండలంలోని జనస్తాన్పల్లి గ్రామంలో శుక్రవారం సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొలుగురి నరసింహ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బొమ్మరి పోయిన లాలు, సురిగి చలపతి, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, కైలాస్, తిరందాస్ శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, స్వామి, స్వామి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



ప్రజాపక్షం/చిట్యాల: ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని మల్లన్న గుట్ట సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించిన సంద ర్భంగా మాట్లాడారు. చిట్యాల మండలంలో సుమా రు రెండు వేల ఎకరాలల్లో వరి పొలాలు ఎండిపోయి రైతులు కష్టకాలాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ. 35వేలు నష్టపరిహారం ఇచ్చి ఆదు కోవాలని డిమాండ్ చేశారు. కరువు వల్ల పంట లేక కొన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని సుధాకర్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ నాయకులు ఐతరాజు నర్సింహ్మా, అరూరి శ్రీను, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, లడే రాములు, గుడిసె లక్ష్మి నారాయణ, ఐతరాజు యాదయ్య పాల్గొన్నారు.

## ఉద్యమకారుల పేరు నమోదు కార్యక్రమం ప్రారంభం



ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ పట్టణ కేంద్రంలో ఉద్యమకా రుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్య మకారుల పేరు నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నెరవేరు స్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ పేరు నమోదు చేసుకున్నారు. ఉద్యమకారుల ఫోరానికి సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, గీత పనివారాల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పలుసం స్వామి, చేనేత సహకార సంఘం నాయకుడు వలిగొండ పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శి గర్దాసు నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్య క్షుడు ఎల్లంకి మహేష్, సాయి తదితరులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్య క్షులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ వలిగొండ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేస్తే గెలుపు ఖాయం

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమం పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని కలిసికట్టుగా సమిష్టిగా కలిసికట్టుగా పని చేస్తే రానున్న ఎన్నికల్లో గెలుపు ఖాయమని భువనగిరి మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ 25వ రజితోత్సవం వేడు కల సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య కార్య కర్తల సన్నాహక సమావేశం స్థానిక జిబిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆయనతో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పి టిసి కోట మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్ యాద



వ్ లు పాల్గొనీ పార్టీ కార్యకర్తలకు ముఖ్య నాయకు లకు రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిట్టి పోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, టౌన్ అధ్యక్షులు సీత వెంకటేశం, ప్రధాన కార్యదర్శి బాలనరసింహ పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను తీర్చిన అధికారులు

ప్రజాపక్షం/తుర్కపల్లి : తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో గతంలో ఉన్న 10 కేవీ ట్రాన్స్ఫారం ఓవర్ లోడ్ కారణంగా తరుచూ కరెంటు ట్రిప్ అవడం జరుగుతుందని, అందువల్ల రైతులకు ప్రజ లకు ఇబ్బందులు పడుతున్నారని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో వెంటనే స్పందిం చిన ఆయన స్థానిక కరెంట్ డిపార్ట్మెంట్ ఏఈ బిక్షపతికి సమస్య పరి ష్కారం చేయాలని సూచనలను మేరకు వెంటనే శుక్రవారం విద్యుత్ అధికారులు 25 కేవీ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ మోయిన్, ఏఎల్ఎం పాండు, రుస్తాపూర్ మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు గజ్జి వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఓంకరి ప్రసాద్, పలందాస్ బాలు గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## తన్విక హాస్పిటల్ ప్రారంభం

ప్రజాపక్షం/మోటకొండూరు : మోటకొండూర్ మండల కేంద్రంలో డాక్టర్ పడిగెల శివకుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన తన్విక హాస్పిటల్ ను ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, స్థానిక ఎస్సై నాగుల ఉపేందర్‌లు హాస్పిటల్ యాజమాన్యంతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తన్విక హాస్పిటల్ సేవలను ప్రజలు అత్యవసర సమ యాలలో వినియోగించుకోవాలని అన్నారు. అనం తరం హాస్పిటల్ సిబ్బంది వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్య క్షులు కొంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్య క్షులు గంగాపురం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు పైల్ల సుధాకర్ రెడ్డి, శర్మ పంతులు, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయం కార్యదర్శి బోల గాని సత్యనారాయణ, కొల్లూరి ఆంజనేయులు, తన్విక హాస్పిటల్ యాజమాన్యం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాపక్షం/వలిగొండ : భువనగిరి పట్టణ కేంద్రం లోనీ శ్రీ సాయి కన్వెన్షన్‌లో వలిగొండ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు బల్లూరి నరేష్ రెడ్డి కీర్తన వివాహానికి వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ వలిగొండ మండల జర్నలిస్టులు రాపోలు సుదర్శన్, బొడిగె సుదర్శన్ గౌడ్, మారగోని శ్రీనివాస్ గౌడ్, బాలగొని హనుమంత్ గౌడ్, దంతూరి లక్ష్మయ్య,రెబ్బ కుమారస్వా మి, హాజర్తై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకం



**ప్రజాపక్షం/చివ్వేంల:** మండలంలోని ఖాసీంపేటలోని బేతెస్థ ప్రార్థన మందిరంలో శుక్రవారం మందిర నిర్వహకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి కొండ వద్ద అతని మరణం జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడమే గుడ్ ఫ్రైడే అన్నారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి యేసుపాదం, ఆదిమళ్ళ బాబు, మామిడి కిరణ్,పేతురు జానయ్య, సురేష్, వెంకన్న, అంజి, అజయ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** క్రీస్తు బోధనలు ప్రపంచ దేశాలకు మార్గదర్శకాలని విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం ఛైర్మన్ పాస్టర్, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ అన్నారు. శుక్రవారం 72గంటల ఉపవాస దీక్షలను చేపట్టారు. తొలుత ప్రధాన వీదుల్లో సిలువ మోస్తూ శాంతి ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమతాల సారాంశం ఒక్కటేనన్నారు. ప్రాణ త్యాగానికి ప్రతీకగా సిలువ మోయడమేనన్నారు.

**ప్రజాపక్షం/నందికొండ:** గుడ్ ఫ్రైడేను పురస్కరించుకొని స్థానిక నందికొండ మున్సిపాలిటీలోని సెయింట్ జోసెఫ్ దేవాలయంలో శుక్రవారం క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.మొదట దేవాలయ ముఖ ద్వారం వద్ద నుంచి క్రీస్తు సిలువను మోసుకుని పోయినపుడు అతను అనుభవించిన ఆయా శ్రమలను మననం చేసుకుంటూ భక్తి కృతజ్ఞతలతో ధ్యానం చేసుకుంటూ 14 స్థలాల సిలువ మార్గాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రెసిడెంట్ అంతయ్య, కార్యదర్శి ఫ్రాన్సిస్, సంఘ పెద్దలు , బొంత అంతోని,మల్లికార్జున, రమేష్ సిస్టర్ లు లలిత, మత్తినా, క్లారా పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్** : క్రీస్తు అనుభవించిన శ్రమల ద్వారా ఈ లోకంలో ఉన్న ప్రజలకు రక్షణ కలిగిందని రేవరన్ కరణం దమన్ కుమార్ బిషప్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని మరియరాణి పెద్ద దేవాలయము నుండి క్రీస్తే శ్రఖుల మార్గము సిలువ మార్గము ను ప్రదక్షిగా గా వెళ్ళి మరియగిరి పుణ్యక్షేత్రములొ సిలువ వేశారు. ఈ ప్రయాణంలో క్రీస్తు అనుభవించిన శ్రమలను నాటక రూపంలో 14 స్థలములలో ప్రదర్శించారు. అనంతరం రెవరన్ కరణం దమన్ కుమార్ బిషప్ మాట్లాడుతూ క్రీస్తు అను భ వించిన శ్రముల ద్వారా ప్రపంచ మానవాళికి శాంతి కలిగిందన్నారు మానవుల పాపాల కోసం. క్రీస్తు మానవ రూపంలో జన్మించి సిలువ మరణం పొందారని వారి గొప్పతనాన్ని కొనియాడారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** దైవ కుమారుడైన ఏసు క్రీస్తు మానవాళిని పాపాల నుంచి విముక్తం చేయడానికి శిలువపై తన రక్తాన్ని చిందించి,మనుషుల పాపాలనూ, దోషలనూ ప్రక్షాళన చేశాడని సర్వలోకానికి సార్వకాలికమైన శాంతి క్షమల సందేశాన్ని తన త్యాగంతో క్రీస్తు చాటి చెప్పారని విచారణ గురువు ఫాదర్ మరయ్య తెలిపారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చ్‌లో ప్రత్యేక దివ్య పూజా బలి నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ మరయ్య క్యాథలిక్ విశ్వాసులకు గుడ్ ఫ్రైడే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ సుపీరియర్ గాలి సుందరి,పుష్ప, బాలసుందరి, కుసుమ,క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

**తిలక్‌నగర్ సిఎస్ఐ చర్చ్‌లో...**

హుజూర్‌నగర్ పట్టణంలోని తిలక్‌నగర్ సిఎస్ఐ చర్చ్‌లో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు వాక్యములు బోధించారు. అలాగే ఉపవాసం తో ఉన్న సుమారు 1000 మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. పాస్టర్ ఫ్రాంక్లిన్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు శిలువ వేయబడిన వాక్యమును బోధించి ఏసు క్రీస్తు త్యాగాన్ని మరువలేనిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రట్రీ కోలపూడి పద్మ,ట్రెజరర్ కోలపూడి జ్యోతి యోహాను,జాన్ రత్నం,కోలపూడి కళ్యాణ్, దగ్గుపాటి సతీష్,సాధనాల సుదర్శనం, ఏలియా,గోలి సైదులు,కోలపూడి జాన్ వెస్లీ,రవి,రమేష్,ప్రేమ్‌చంద్,మామిడి అశోక్,విజయ రాణి,మణికు,కాంతమ్మ,రోజమ్మ,శ్రీవిద్య,పద్మ,రత్తమ్మ,నిర్మల రాణి తదితరులు పాల్గొన్నారు.









# నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి

**-మంజూరైన ప్రతి పైసాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నాం**
**-నూతన భవనాల నిర్వహణను అధికారులు పర్యవేక్షించాలి**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**
**రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే**





**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు, వసతుల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నానని, ప్రభుత్వం మంజూరు చేస్తున్న ప్రతిపైసా దుర్వినియోగం కాకుండా నిత్యం పర్యవేక్షిస్తూ ప్రజలకోసం వెచ్చిస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగులో రూ.16 లక్షల నిధులతో నిర్మించిన షబ్ సెంటర్ భవనానికి, చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనిలో రూ.20 లక్షల వ్యయంతో, వెంకటేశ్వర కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో, విద్యానగర్ కాలనీలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనాలను శుక్రవారం కూనంనేని ప్రారంభించి ప్రజా సేవకు అంకితం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలో ఐటిడిఏ నిధులతో నాలుగు వ్వావనాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. ఇప్పటికి నియోజకవర్గ పరిధిలో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేశామన్నారు. ప్రజలకు నిత్యావసరాలైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తుసుకున్నామన్నారు. ఎమ్మెల్యే నిధులతో నియోజకవర్గంలో 14 సంఘాల భవనాలు, 7 బస్సు సెల్టర్లు, విద్యుత్ స్తంబాలు, ప్రభుత్వ భవనాలు, విద్యాలయాల అభివృద్ధి, రహదార్లు, డ్రైన్లు నిర్మించనున్నామని, వీటికోసం రూ.10 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలో వీటికి మంజూరు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ, పట్టాన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, సమస్యలు లేని నియోజకవర్గాన్ని నిర్మించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, తహాశీల్దార్లు కెవిఆర్కె ప్రసాద్, కృష్ణ, ఎంపిడివోలు హాంకు బాబు, శుభాషిణి, ఐటిడిఏ అధికారులు శ్రీకాంత్, మధుకర్, శాఖల అధికారులు శివాలాల్, శివకృష్ణ, వెంకటస్వామి, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, లగడపాటి రమేష్, పొలమూరి శ్రీనివాస్, నూనావత్ గోవిందు, లింగయ్య, అజయ్, యాంఙ్ర మహేష్, నగేష్, పూనెం శ్రీను, గౌస్, నాని, వెంకటేష్, హరీష్, రమణ, జక్రయ్య, వీరయ్య, చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, కొల్లి నాగేశ్వరరావు, ఆకుల వెంకటేశ్వర్లు, పూర్ణ, పున్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కల్పించే చట్టం ‘భూ భారతి’

**-ఏళ్ల తరబడి ఉన్న భూ సమస్యలకు పరిష్కారం..**
**-గత ధరణిలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడ్డ వైనం..**
**-రైతులకు అవగాహన సదస్సులో**
**కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎమ్మెల్యే పాయం**




**ప్రజాపక్షం/పినపాకః** ప్రజల కోసం, ప్రత్యేకంగా రైతుల భూములపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ అన్నారు. పినపాక మండల కేంద్రంలోని జి.వి.ఆర్ కల్యాణ మండపంలో భూ భారతి చట్టం అవగాహన సదస్సును పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుతో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకుంటే నిర్దేశించిన సమయంలో స్థానిక తహశీల్దార్‌లు పరిష్కరిస్తారన్నారు. ఈ చట్టం ద్వారా భూములకు సంబంధించి అవినీతిని అరికట్టి రెవెన్యూ శాఖను బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలట్ స్టడీ కోసం ప్రత్యేకించి కొన్ని మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి నూతన ఆర్‌ఓఆర్ చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపుతుందని పేర్కొన్నారు. వివాదాలకు తావు లేకుండా రైతుల భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ కొత్త చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణలకు ఆస్కారం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి మ్యాప్ తయారు చేయనున్నట్లు చెప్పారు. వారసత్వంగా వచ్చిన భూములకు ముందు సమగ్ర విచారణ చేస్తామన్నారు. గ్రామ స్థాయిలోని సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. భవిష్యత్తులో ప్రజల భూ సమస్యలు తలెత్తకుండా భూ భారతితో చెక్ పెట్టవచ్చన్నారు. భూమి రిజిస్ట్రేషన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్ లో భూ మ్యాపింగ్ నమోదవుతుందని తెలిపారు. భూకమతాలకు భూధార్ కార్డులు జారీ చేయనున్నట్టు చెప్పారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చట్టంలోని ముఖ్యాంశాలను కలెక్టర్ స్వయంగా సమావేశంలో వివరించారు. మండలానికి చెందిన రైతుల నుంచి భూ సంబంధిత ఫిర్యాదులు స్వీకరించి వాటిపై సమీక్షించి పరిష్కార విధానాలను తెలిపారు. రైతులు అడిగిన ప్రతి సమస్యకు కలెక్టర్ సవివరంగా వివరణ ఇచ్చారు. భూభారతి చట్టంపై తహశీల్దార్లు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానంగా జీవించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా చట్టాన్ని అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన భూభారతి పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం మరో 14 అంశాలను పొందుపరిచిందని తెలిపారు. భూముల విషయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా ఏడాదిలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. భూమి విలువ రూ.5లక్షల లోపు ఉంటే ఆర్డీఓ స్థాయి, రూ.5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం ఉందని తెలిపారు. ఇక నుంచి పరిశీలించిన తర్వాతనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిస్తారని తెలిపారు. మే 1 నుంచి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2నుంచి పట్టాలు ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికే కాంగ్రెస్ ప్రభుత్వంభూ భారతి చట్టాన్ని తెచ్చిందని దీని ద్వారా రైతులకు సరైన న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణిలో చాలా పొరపాట్లు జరిగాయని, అర్హులైన రైతులు నష్టపోగా పాలకులు వేల ఎకరాల భూమిని కబ్జా చేశారని అన్నారు. ధరణి ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిని గుర్తించి క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. అధికారులు గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ఈ చట్టంతో కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, ఏడిఏ తాతారావు, తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఏపీఓ వీరభద్రస్వామి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మండలానికి చెందిన వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# వైరాలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు

**సిలువ మార్గంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**



**ప్రజాపక్షం/వైరాః** వైరాలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా సిలువ మార్గం, ప్రత్యేక ప్రార్ధనలు శుక్రవారం నిర్వహించారు. యేసుక్రీస్తు పొందిన సిలువ శ్రమలను, ప్రజలకు తెలియ జేస్తూ సిలువను మోస్తూ సిలువను ఆరాధిస్తూ ప్రదర్శనగా సిలువ మార్గం నిర్వహించారు. యేసు మరణం ప్రజల పాప విమోచనకు కారణమైన మరణం, కావున ఈ శుక్రవారాన్ని శుభదాయకం అని క్రైస్తవులు నమ్ముతారు అనే ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. వైరా పాత బస్టాండ్ వద్ద సిలువ మార్గంలో పాల్గొని సిలువను మోసారు. ఈ సిలువ మార్గంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ మాజీ చైర్మన్ జైపాల్, కాంగ్రేస్ పట్టణ, మండల కాంగ్రేస్ అద్యక్షులు ఏదునూరి సీతారాములు, శీలం వెంకటనర్సిరెడ్డి, ఫణితి సైదులు, వీరంశెట్టి సీతారాములు, దార్న రాజశేఖర్, ఫణి శ్రీను, కట్ల సంతోష్, పమ్మి అశోక్, బిడికె.రత్నం, జవ్వాజి నాగరాజు, అంబర్లపూడి మురళి తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు తరలి రండి

**-మాజీ ఎంఎల్ఏ చంద్రావతి**

**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత రాష్ట్ర సమితి రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న జరిగే సభకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రావతి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మహిళా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం చంద్రావతి పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దశాబ్ద కాలంపాటు మహిళలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ తీసుకువచ్చిన బతుకమ్మ చీరల పథకానికి తిలోదకాలు ఇచ్చిందని కేవలం ఉచిత బస్సు పథకంతో మహిళలను వంచించే ప్రయత్నం చేస్తుందన్నారు. మహిళలకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వంలో చెబుతున్న ఏ పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదని చంద్రావతి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం చెందడంతో ప్రజాల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన బిఆర్ఎస్‌కు తిరిగి అధికారం తథ్యమని, ఈ నేపథ్యంలో జరగనున్న రజతోత్సవ సభకు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని చంద్రావతి కోరారు. చంద్రావతి కేసిఆర్, కవితతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# నేడు భూ భారతిపై సెమినార్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భూ భారతి చట్టంపై ఖమ్మంలో సెమినార్ నిర్వహిస్తున్నట్లు గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం డిపిఆర్‌సి భవన్ నందు ఈ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మంజిల్లా పూర్వ విఆర్‌వోలు, విఆర్ఏలు పాల్గొనాలన్నారు. ఈ సెమినార్‌కు రెవెన్యూ ప్రముఖులు హాజరై భూ భారతి చట్టం విధి విధానాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఉమ్మడి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పూర్వ విఆర్‌వో, విఆర్ఏల నుండి పదోన్నతులు పొందిన వారికి విధులు, బాధ్యతలపై ప్రత్యేక సెమినార్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిపివోల విధులు, బాధ్యతలపై, భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టం, మానవ విలువలు, సంబంధాలు, ఉద్యోగుల సర్వీస్ రూల్స్, హక్కులు తదితర అంశాలపై అనుభవజ్ఞులైన వారిచే అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ః** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీలలోని చర్చ్‌ల ఆధ్వర్యంలో క్రైస్తవులు అత్యంత పర్వదినంగా జరుపుకునే గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా... కరుణగిరి చర్చ్‌లో, దారేడు చర్చ్ తరుపున అక్కడి నుంచి దానవాయిగూడెం వరకు విశ్వాసులు సిలువ మార్గాన్ని అనుసరించారు. ఈ కార్యక్రమాలలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్, కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాద్‌రాజు, ఫాదర్లు తప్పెట శౌరి, విజయ్‌కుమార్, మత గురువులు, సిస్టర్స్, బ్రదర్స్, సంఘం బాధ్యులు, ఏవైఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ ఉసికల రవి, సిపిఐ మండల నాయకులు ఆరెంపుల కృష్ణ, ప్రవీణ్, కోటి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.